జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 08 | జూన్ | 2025 | పేజీలు: 08

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం
### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి
2





ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి
## అనుసంధానం చేయాలి
**రైతే పెద్ద శాస్త్రవేత్త.. రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి**
**రైతుల అభివృద్ధికి సీఎం కృషి.. రైతు మహోత్సవంకు పంపింది సీఎం**
**ధరణితో రైతులు ఇబ్బంది.. భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం**
**నకిలీ సీడ్ వల్ల నష్టపోయిన రైతులు.. త్వరలోనే విత్తన చట్టం**
**భూపరీక్ష చేసుకొని అనుకూలమైన పంట వేయాలి**
**రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**





**హుస్నాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి):** ఉపాధి హామీ పథకం వల్ల గ్రామాల్లో కూలీలా కొరత ఏర్పడిందని ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కోరారు. హుస్నాబాద్ ..మిగతా 2లో

## యెన్కెపల్లి 60 కుటుంబాలకు
## అండగా బీఆర్ఎస్
**తేల్చి చెప్పిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**
**5 ఆప్షన్స్ ఏమీ లేవు 6వ ఆప్షన్స్ భూమి ఇవ్వడానికి రైతులు సిద్ధంగా లేరు**
**సవాల్ విసిరిన సబితా ఇంద్రారెడ్డి**
**ప్రభుత్వానికి పి. ఓ .టి భూమి 1000 ఎకరాలు ఉంది అందులో నుండి గోశాలకు ఇవ్వొచ్చు కదా అని ఆర్డీ వో చంద్రకళని ప్రశ్నించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**
**కోకాపేటలో 200 ఎకరాలు గోశాల ఉంది మళ్లీ ఇక్కడ ఎందుకని ప్రశ్నించిన సబితా ఇంద్రారెడ్డి**





**మొయినాబాద్, జూన్7 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ లో యెన్కెపల్లి గ్రామ రెవెన్యూలో ఉన్న 99.14 ఎకరాల సాగు భూములను ప్రభుత్వం గోశాల ఏర్పాటుకు స్వాధీనం చేసుకుంటున్నందుకు నిరాసనగ పేద రైతులకు మద్దతుగా, పేద రైతులకు మద్దతుగా భూమిని కోల్పోయిన పేద రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తేల్చి చెప్పిన మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించి వారి నుంచి పూర్తి వివరాలు తెలుసుకొని భూమి కోల్పోతున్న రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం భూ పోరాటం చేద్దామని యెన్కెపల్లి రైతులకు హామీ ఇచ్చారు, ఈ ..మిగతా 2లో



## రైతులకు నాణ్యమైన విత్తనాలు
## విక్రయించాలి
**మండల వ్యవసాయ అధికారి రవినాథ్**
**విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్త వహించాలి**
**అనుమతి పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలి**

**యాచారం, జూన్ 07 (ప్రజాజ్యోతి):** రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఎరువులు, విత్తనాలను పరిశీలించారు. ఎరువుల విత్తనాలను పరిశీలించిన ..మిగతా 2లో

7 లక్షల 21వేల సీఎంఆర్ఎఫ్
## చెక్కుల పంపిణీ
**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 7 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనరంజకమైన పాలన అందిస్తుందని, ప్రతి ఒక్కరి సంక్షేమానికి ఈ ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు.శివ్వంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.7,21,000 విలువైన చెక్కులను మండల కేంద్రమైన శివంపేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా నివాసంలో ..మిగతా 2లో



## మండల వ్యాప్తంగా
## భక్తి శ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు
**త్యాగగుణం, దైవ భక్తికి ప్రతీక బక్రీద్ పండుగ**

**యాచారం, జూన్ 07 (ప్రజాజ్యోతి):** భక్తి భావం ఆధ్యాత్మిక చింతన మరింత సంతరించుకోగా మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు శనివారం బక్రీద్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. త్యాగ గుణం, దైవభక్తికి ప్రతీక అయిన బక్రీద్ సందర్భంగా పండుగకు ముందే గ్రామాల్లో ప్రధాన ఈద్గాలను, మసీదులను సుందరంగా అలంకరించారు. ఉదయమే ఈద్గాల వద్దకు బయలుదేరి సామూహికంగా ప్రార్థనలు నిర్వహించారు. సర్వ మానవాళి ఒకరి పట్ల ఒకరు కరుణ, శాంతి, సహనం, త్యాగం, సౌభ్రాతృత్వం కలిగి ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు ..మిగతా 2లో

## మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

మొదటి పేజీ తరువాయి...

చేశారు. దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించేలా బక్రీద్ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని మత పెద్దలు చెప్పారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ వేడుకల్లో చౌదర్పల్లికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి షమీం ఆయా గ్రామాల ముస్లిం సోదరులు ఉన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

మొదటి పేజీ తరువాయి...

ఆయన మాట్లాడారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో రైతుల నాణ్యమైన విత్తనాల కోసం జాగ్రత్తలు వహించాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సమయంలో బిల్లును తీసుకొని భద్రపరుచుకోవాలని తీసుకున్న బిల్లుపై డీలర్ రైతు సంతకం ఉండాలని చెప్పారు. పంటకాలం పూర్తయ్యే వరకు రసీదును భద్రపరుచుకోవాలని అవసరమైనప్పుడు బిల్లు ఆధారంగా ఉంటుందన్నారు. లైసెన్సు లేని వ్యాపారులు గ్రామాల్లో విత్తనాలు విక్రయిస్తూ బిల్లులు ఇవ్వని వారిపట్ల వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆదికృత డీలర్ల వద్ద గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. రైతులంతా వ్యవసాయ శాఖ సూచించిన నిబంధనలు పాటించాలని కోరారు.

## యెన్కెపల్లి 60 కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, గత 18 నెలలుగా రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గంలో ముఖ్యంగా మహేశ్వరంలోని కందుకూరు ఘటన, కొడంగల్ లోని, లగచర్ల, నిన్న గద్వాల్, నేడు యెన్కెపల్లి వరుస ఘటనలు బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, భూమిని కోల్పోతున్న రైతులకు మద్దతుగా స్థానిక అధికారులకు ఫోన్ చేసి వివరణ కోరగా వారు ప్రభుత్వ భూమి అని చెప్పడంతో, ఈ విషయంలో సబితా ఇంద్రారెడ్డి 1998 వరకు ఈ భూమి రైతుల పేరు మీద ఉంది, వాళ్లు సిస్తులు కట్టి అట్టి భూమిని వ్యవసాయకంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు, ఈ భూమి రైతుల ఆధీనంలో ఉన్నది, వీళ్ళకి హక్కులు ఉన్నాయి కదా, 70 సంవత్సరాలనుంచి రైతులు సాగు చేసుకున్నారు కాబట్టి రైతులకు ఈ భూమి పై అక్కును కల్పించాలని తెలిపారు, 1998 లో ఉన్న ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, లైన్ పోలింగ్ విషయంలో గవర్నమెంట్ పని కాలంలో వచ్చిందని తెలిపారు, రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా భూములు లాక్కోవడం అన్యాయమని అధికారులను నిలదీశారు, ప్రభుత్వం నిజంగా భూమిని పూలింగ్ చేయాలంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చట్టం ప్రకారం చెయ్యాలని కోరుతూ, మొయినాబాద్ లో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది దాంట్లో ఏర్పాటు చేయండి అని చేవెళ్ల ఆర్టీవో తెలిపారు, భూములు కోల్పోతున్న రైతులకు భరోసా కల్పిస్తూ ఇన్చార్ మంత్రితో మాట్లాడతానని, అని తెలియజేస్తూ, మనకు చివరిగా న్యాయపోరాటం ఉంది కాబట్టి న్యాయపోరాటం చేద్దామని అన్నారు, రైతులను పిలిచి సమోసాలు, నీళ్లు, ఇచ్చి చల్లగా చేస్తారు, మీరు చల్లగా కావద్దు, గట్టిగా ఉండండి, మీకు అండగా మేమున్నాము, మా బి,ఆర్,ఎస్ సైనిక నాయకులు నీకు అందుబాటులో ఉంటారు,యెన్కెపల్లి పేద రైతులకి భరోసా కల్పించిన సబితా ఇంద్రారెడ్డి, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపల్లి అనంత్ రెడ్డి, మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి, నరోత్తం రెడ్డి, నరసింహారెడ్డి, దేశముల ఆంజనేయులు, రాఘవరెడ్డి, ముదిగొండ రవి యాదవ్, రామ్ రెడ్డి, దర్గా రాజు, సంగం రాజు, నరసింహ గౌడ్, సురేందర్ గౌడ్, సుధాకర్ యాదవ్, గడ్డం వెంకట్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సిపిఎం నాయకులు, అల్లి దేవేందర్, కుమ్మరి రాము, కుమ్మరి శ్రీనివాస్,ముదిగొండ సురేష్ యాదవ్,పెంద్యాల శ్రీనివాస్, అరవింద్ రజాకా, షాబాద్ ప్రవీణ్, మోతుపల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

వ్యవసాయ మార్కెట్ కమిటీలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రైతు మహోత్సవం రెండవ రోజు శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అన్ని స్టాల్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రైతే పెద్ద శాస్త్రవేత్త అని రైతు బిడ్డా సీఎం రేవంత్ రెడ్డి మమ్ములను ఇక్కడికి పంపారన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఐనప్పటి నుండి రైతులకోసం ఆలోచన చేస్తున్నాడన్నారు. ధరణితో లక్షలాది మంది రైతులు ఇబ్బంది పడ్డారని రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ధరణి ప్లేస్ లో భూ భారతి తెస్తామన్నారు మాట ప్రకారం చేశారన్నారు. నకిలీ సీడ్ వల్లనే రైతులు నష్టపోతున్నారని మల్టీనేషనల్ కంపెనీల వల్ల రైతులు అగమౌతున్నారని అందుకు రైతుకు విత్తన హక్కును కల్పించే దిశగా విత్తన చట్టం తీసుకురాబోతున్నారని తెలిపారు.

ములుగులో కొన్ని మల్టీనేషనల్ కంపెనీలు మొక్క జొన్న విత్తనోత్పత్తి చేసి రైతులను ఆగం చేశారన్నారు. ములుగు ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు. త్వరలో విత్తన చట్టం తీసుకురావాలని నిర్ణయం తీసుకొని కమిటీ వేశారని ఆవిత్తన కమిటీ జిల్లాల పర్యటన చేసి రైతుల నుండి అభిప్రాయాలు సేకరిస్తుందని వెల్లడించారు. ఇప్పటికే మహబూబ్ నగర్, నిజామాబాద్ లో రైతు పండుగలను చేసుకున్నాం ఇప్పుడు హుస్నాబాద్ లో రైతు మహోత్సవం జరుగుపుకుంటున్నాం అన్నారు. రైతుకు సెలవు ఉండదు పండుగైన పబ్బమైన సాగు లోనే ఉంటారన్నారు. పసుపు పంటలో రైతులు చాలా ఇబ్బంది పడ్డన్నారని కానీ పసుపు వల్ల కరోనా నుండి చాలామంది బయటపడ్డారని ప్రధాని మోడీ చెప్పారన్నారు. సాంప్రదాయ పంటలు సాగుచేయాలన్నారు.



విత్తనం వల్ల రైతులు ఒంటరయ్యారన్నారు.

పసుపు రైతు యాంత్రీకరణ వైపు రావాలన్నారు. పసుపు పీకడానికి, ఉడకబెట్టడానికి, పాలిష్ చేయడానికి శ్రమపడ్తున్నారని యాంత్రీకరణ దిశగా రైతులు ఆలోచన చేసి ముందుకు సాగాలన్నారు. వ్యవసాయంలో ఇబ్బందులు దూరం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఆనాడు వైఎస్ రుణమాఫీ చేస్తే, ఈనాడు రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచారన్నారు. రైతు భరోసా కూడా వేస్తున్నారని ఐతే గుట్టకు రోడ్లకు కాదు సాగు చేసే భూమికి చేశారన్నారు. వడ్లకు 500 రూపాయల బోనస్ వల్ల చాలా మంది రైతులు లాభపడ్డారన్నారు. రైతు కమిషన్ వచ్చి 6నెలలు అయ్యిందని చాలా పనులు చేశాం అన్నారు. ఆదర్శ రైతు వ్యవస్థను తీసుకురావాలని చెప్పామన్నారు. రైతుకు కులం మతం లేదు రైతు అందరి వాడు అన్నారు. త్వరలో ఆదర్శ రైతును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని తెలిపారు.

తెలంగాణ చెరువుల రాష్ట్రం గొలుసుకట్టు చెరువుల నిలయం అన్నారు. మేజర్ నుండి మైనర్ ఇరిగేషన్ ను విడదీసి చెరువుల బాధ్యత రైతులకు ఇవ్వాలని చెప్పామని అదికూడా త్వరలో అమలవుతుందన్నారు. ఎక్కడెక్కడ ఎలాంటి పంటలు పండుతాయో అక్కడ ఆయా మార్కెట్లు ఉండాలని రైతు కమిషన్ సూచించింది తెలిపారు. రైతులు ఐక్యంగా ఉండాలి పూర్వం కుటుంబాలు ఎలావున్నాయో రైతులు కూడా అలా కలిసి పనిచేయండి అన్నారు.కేంద్రం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఇందిరా గాంధీ హయాంలో బ్యాంకుల జాతీయకరణ చేశారని దాని ద్వారా రైతులకు బ్యాంకులు అందువాటులోకి వచ్చాయన్నారు.

### రైతులకు ఉపయోగపడేలా రైతు మహోత్సవం: సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి

రైతులకు ఉపయోగపడేలా ఇక్కడ రైతు మహోత్సవం జరుగుతోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. యంత్రపరికరాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. రైతే పెద్ద శాస్త్రవేత్తకానీ నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని రైతులు మళ్లీ స్వతహాగా విత్తనం తయారుచేసుకోవాలని తెలిపారు. అధిక దిగుబడుల కోసం చేస్తున్న ప్రయోగాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రసాయనాలు తగ్గించాలని పెస్టిసైడ్ వాడకుండా కూడా చాలామంది రైతులు అధిక దిగుబడి తెస్తున్నారని తెలిపారు.

### వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు: సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

భారత్ వ్యవసాయ దేశం అని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు తీసుకురావడానికే ఈ రైతు మహోత్సవం ఏర్పాటు చేశామని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. నిన్న, ఇవాళ పదివేల మంది రైతులు హాజరయ్యారని తెలిపారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేశారని వ్యవసాయ, వ్యవసాయన పరికరాల స్టాల్స్ వున్నాయన్నారు. ఫామ్ మెకనైజేషన్ కు సంబంధించి యంత్రపరికరాలు కూడా స్టాల్స్ లో వున్నాయన్నారు. బ్యాంకుల స్టాల్స్ కూడా వున్నాయని ఎవరైనా ఈఎంఐ కింద రుణాలు పొంది యంత్రాలు తీసుకోవచ్చన్నారు. రైతులకు వివిధ అంశాలపై శిక్షణ తరగతులు జరుగుతున్నాయని రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ భవాని, కెవిఎన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, ఏఎంసి చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక తదితర శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

### ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, జూన్ 07(ప్రజా జ్యోతి): బిజినపల్లి మండల కేంద్రం ఫంక్షన్ హాల్లో మండల కేంద్రంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు న్యాయం జరుగుతోంది అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు





తీసుకుంటున్నామని పేదల జీవితాల్లో సుస్థిరత తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఇందిరమ్మ పథకం ద్వారా పేదల ఇంటి కల నెరవేరుతోందని పేర్కొన్న ఎమ్మెల్యే,ఇల్లు కేవలం నివాస స్థలం మాత్రమే కాదు,అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం,భవిష్యత్తు ప్రతి లబ్ధిదారుని జీవితంలో ఇది కొత్త ప్రారంభం అవుతుంది.అని అన్నారు.

కార్యక్రమంలో మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 7 లక్షల 21వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

లబ్ధిదారులకు శనివారం రాజిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే మా లక్ష్యమన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం నా కర్తవ్యంగా భావిస్తున్నానని,నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా ధర్మ బాధ్యత అన్నారు. ఇలాంటి సహాయ,సహకార కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని రాజిరెడ్డి గుర్తు చేశారు.ఆ తర్వాత

ఆర్థిక సహాయాన్ని స్వీకరించిన లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు.అనంతరం వారు రాష్ట్ర ప్రభుత్వానికి,ఆవుల రాజిరెడ్డి లకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి,నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,నాయకులు గడ్డమీద కృష్ణగౌడ్, వారాల గణేష్,వేణుగోపాల్ రెడ్డి,కాముని శ్రీనివాస్,పుట్ట మహేందర్,సారా శివరామగౌడ్,కాంలేగారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్ లతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

### హైదరాబాద్‌లో స్టార్టప్ వ్యవస్థాపకుల కోసం ఫౌండర్స్ అరీనా, ఫ్లాగ్‌షిప్ పిచింగ్ పోటీ ప్రారంభ ఎడిషన్




**శేరిలింగంపల్లి,జూన్ 07 (ప్రజాజ్యోతి):** వ్యవస్థాపక విద్యను మార్చే మార్గదర్శక సంస్థ బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, శనివారం హైదరాబాద్ టెక్ పార్క్ మధ్యలో ఉన్న బోవర్ క్యాంపస్‌లో భారతదేశ యువ స్టార్టప్ టాలెంట్ కోసం లాంచ్‌ప్యాడ్ అయిన ఫౌండర్స్ అరీనాను విజయవంతంగా నిర్వహించింది.ఒక వినూత్న వ్యాపార ఆలోచన పోటీ, దీనిలో స్టార్టప్ మెంటర్లు, ఇన్నోవేషన్ లీడర్లు పెట్టుబడిదారులు జ్యూరీ సభ్యులుగా ఉన్నారు.ఎడ్‌టెక్, ఫిన్‌టెక్, స్థిరమైన ఉత్పత్తులు,సామాజిక ఆవిష్కరణ మరియు అనేక ఇతర రంగాల నుండి 100o మంది వ్యక్తుల విభిన్న సెట్ నుండి వినూత్న పిచ్‌లను వీక్షించారు.భారతదేశంలో పెరుగుతున్న ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలో వారి ఆలోచనలను పరీక్షించడానికి,అభిప్రాయాన్ని స్వీకరి ంచడానికి,అర్థవంతమైన కనెక్షన్‌లను నిర్మించడానికి ఫౌండర్స్ అరీనా విద్యార్థులు మరియు ఔత్సాహికులతో పాటు ప్రారంభ దశ వ్యవస్థాపకుల సామర్థ్యాన్ని పరీక్షించింది. జూనియర్ (18 ఏళ్లలోపు), ఓపెన్ (18-30) మరియు ప్రో అనే మూడు లీగ్‌లుగా విభజించబడింది - పిచింగ్ పోటీ వయస్సు మరియు అనుభవంతో సంబంధం లేకుండా అవకాశాలను ప్రజాస్వామ్యం చేసింది, ముడి భావనలు నమూనాలతో వ్యక్తులకు వారి వ్యవస్థాపక ప్రయాణంలో ఆదాయాన్ని సంపాదించే వెంచర్‌లకు సహాయం చేసింది. పాల్గొన్న ప్రతి వారికి పిచింగ్ కోసం 7 నిమిషాల సమయం లభించింది, తరువాత ప్రత్యక్ష ప్రశ్నోత్తరాలు, జురీ ప్యానెల్ నుండి అభిప్రాయం లభించింది.బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ %ꤷ% సీరియల్ వ్యవస్థాపకుడు పవన్ అల్లెనా, ఫౌండర్స్ అరీనాపై తన అనుభవాలను పంచుకుంటూ,చాలా ప్రారంభ దశ వ్యవస్థాపకులు.ఈ కార్యక్రమానికి ముందు, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రెండు వారాలలోపు 200o దరఖాస్తులను అందుకుంది, ఇది యువ భారతీయులలో వ్యవస్థాపకత పట్ల పెరుగుతున్న ఉత్సాహాన్ని హైలైట్ చేస్తుంది. ఇది స్థాపించబడిన వెంచర్‌లకు మించి,తరచుగా సాంప్రదాయ స్టార్టప్ షోకేస్‌ల నుండి దూరంగా ఉండే అధిక-సామర్థ్య ఆలోచనాపరులను చేర్చడానికి ఫౌండర్స్ అరీనా యొక్క సమగ్ర ఆకృతిని కూడా నొక్కి చెబుతుంది.ఈ భావన ఈ కార్యక్రమంలో కేంద్రీకృతమైంది, ఇక్కడ జ్యూరీలు పిచర్‌లకు అర్థవంతమైన ఫీడ్‌బ్యాక్ లూప్‌ను అందించారు, ప్రత్యక్ష విమర్శ, మార్గదర్శకత్వం మరియు ఇంక్యుబేటర్లు మరియు యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లకు సిఫార్సులను అందించారు.

# హుస్నాబాద్ ఈద్గాలో ముస్లిం సోదరులు నమాజ్





**హుస్నాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి):** బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం హుస్నాబాద్ ఈద్గాలో ముస్లిం సోదరులు నమాజ్ నిర్వహించారు. బక్రీద్ పండుగ త్యాగం, భక్తి ,విశ్వాసానికి, ప్రతీక, అని మొహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, వాలా నవీన్ రావు, జామా జామా మజీద్ అధ్యక్షులు యండి బాషుమియా, ప్రధాన కార్యదర్శి ఎండి హసన్, ఆలంగిర్ మజీద్ అధ్యక్షులు ఎండి అన్వర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్, యండి ఫసి యేద్దీన్, యండి దస్తగిర్, యండి షబ్బీర్, సయ్యద్ పాషా, తాజ్ పాషా, ముంతాజ్, ఖమాల్ సాబ్, సయ్యద్ ఇంతియజ్, రూహుల్ అమీన్, జహంగీర్, అజీమ్, అఫ్జల్ పాషా, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన మైనంపల్లి హనుమంతరావు,ఆవుల రాజి రెడ్డి,ఆంజనేయులు గౌడ్





**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 07:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా కళ్యాణం, బోనాలు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,ప్రత్యేక పూజలు నిర్వహించారు,వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మైపాల్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, బండారు గంగాధర్,గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,బండారి నగేష్,పిల్లి మధు,పెద్దపులి సతీష్,నాని,గుర్రాల బాలేష్,బాసంపల్లి నరసింహులు,జింక మల్లేష్,పిల్లి సుధాకర్,తలారి హనుమంతు,కమ్మరి వినయ్, కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

# మేకల కనకయ్య బోయినికృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం




**మర్కూక్ జూన్ 07(ప్రజాజ్యోతి )** మండలంలోని పాములపర్తి గ్రామంలో శ్రీ శ్రీ దుర్గమ్మ తల్లి విగ్ర వర్ ప్రతిష్ట మహోత్సవ భాగంగా శనివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అలాగే గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా గ్రామ మాజీ సర్పంచ్ చంద్రకళ మేకల కనకయ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ భక్తులకు ఎల్లప్పుడూ సేవ కార్యక్రమంలో ముందుంటానని పేర్కొన్నారు. దేవుళ్ళ ఆశీర్వాదాలు ఉన్నప్పుడే అందరూ బాగుంటారని వివరించారు. కార్యక్రమంలో గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్



**పరిగి, జూన్ 07 (ప్రజాజ్యోతి) :** బక్రీద్ పండుగ ను శనివారం పరిగి నియోజకవర్గంలో ముస్లిం సోదరులు ఈద్గాలలో నమాజ్ పాటించి ఘనంగా జరుపుకున్నారు. ముజాహిద్పూర్ గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్ మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ బోధించిన నియమాలను పాటిస్తూ, ధానధర్మాలు చేస్తూ పేదల ఆకలి తీర్చే పండగ బక్రీద్ అని అన్నారు. సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి

**నర్సాపూర్ జూన్ 07 (ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో 9 ఏళ్ల బాలిక మృతి చెందిన ఘటన నర్సాపూర్ -తూప్రాన్ ప్రధాన రహదారిపై గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి పట్టణానికి చెందిన అర్జున్ లలిత దంపతుల కూతురు అర్చన(9) రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో నర్సాపూర్ వైపు వస్తున్న కారు చిన్నారిని ఢీకొట్టింది. దీంతో అర్చన అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బషీరాబాద్ జూన్ 07 ప్రజా జ్యోతి** మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు తాండూర్ లో ఆదివారం రోజు వారి నివాసం నందు ఘనంగా నిర్వహించారు. బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఇర్ఫాన్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు

## చెరువులో పడి ఓ వ్యక్తి మృతి.

### వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

**తాండూర్ జూన్ 7ప్రజా జ్యోతి:-** ఓ వ్యక్తి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చించో ల్లి తాలూకా, మిర్యాణం గ్రామానికి చెందినవాడే మాసప్ప (45) సంవత్సరాల వ్యక్తి తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామ శివారులోని పాలిష్ యూనిట్లో కార్మికుడిగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని తెలిపారు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో నర్సారెడ్డి భూపతి రెడ్డి భేటీ



**కుత్బుల్లాపూర్ జూన్ 7(ప్రజా జ్యోతి)** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సారెడ్డి భూపతి రెడ్డి పాటు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి మహేష్‌కుమార్ గౌడ్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలను చర్చించడం జరిగింది.

# ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తాం

### -ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, జూన్ 07 ప్రజా జ్యోతి** తెల్కపల్లి మండలం కేంద్రం లో 619 లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను శనివారం పంపిణి చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇల్లు అనేది ప్రతి మనిషి కల ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ హౌసింగ్ పథకం లక్ష్యమని,అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి,గృహ నిర్మాణానికి ఈ మంజూరు





పత్రాలు అండగా ఉంటాయని అన్నారు.ఇదే చైతన్యంతో నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఇల్లు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు.ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్



కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,ప్రజాప్రతినిధులు, మండల అధికారులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,నాయకులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## మైలార్దేవుపల్లిలో దారుణం మద్యం మత్తులో భర్త హల్ చల్

### భార్యాభర్తల మధ్య ఘర్షణ, అడ్డొచ్చిన మరో మహిళపై కత్తితో దాడి

### తీవ్రగాయాలు ఆసుపత్రికి తరలింపు పరిస్థితి విషమం





**రాజేంద్రనగర్, జూన్ 07 (ప్రజా జ్యోతి)** మద్య మత్తులో భర్త హల్చల్ సృష్టించి భార్య అనుకోని మరో మహిళపై కత్తితో దాడి చేసిన ఘటన మైలార్దేవుపల్లిలో పోలీస్ స్టేషన్ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీలో చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే మహారాష్ట్ర నాందేడ్ కు చెందిన భార్యాభర్తలు సలీం, రేష్మ ఇద్దరు తన కూతురు చూసేందుకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ డిఎన్జీఎస్ కాలనీలో హత్యకు ఉంటున్న కూతురు నేహా వద్దకు వచ్చారు. శుక్రవారం రాత్రి భర్త సలీం మద్యం సేవించి భార్య రేష్మా తో గొడవకు దిగాడు. గొడవ కాస్త పెద్దగా కావడంతో పక్కనే ఉన్న జుబేదా బేగం అనే మహిళ గొడవ వద్దని చెప్పడంతో పక్కనే ఉన్న కత్తి తీసుకొని భార్యపై దాడి చేస్తున్నానని మధ్యలో వచ్చిన జుబేదా బేగం అనే మహిళపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. దీంతో మహిళలకు తీవ్ర గాయాలు కావడంతో రక్తం మడుగులో పడి ఉంది, పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు. ఘటన స్థలానికి చేరుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు గాయపడ్డ మహిళను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు సలీంకు అదుపులకు తీసుకొని విచారిస్తున్నారు.

## మెగా టౌన్‌షిప్ ప్రాజెక్టును ప్రకటించిన జిస్క్వేర్ గ్రూప్




**హైదరాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** దక్షిణ భారత దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జి స్క్వేర్ గ్రూప్, ప్లాట్లు, మిశ్రమ వినియోగ అభివృద్ధిని కలిపే విశాలమైన టౌన్‌షిప్ ప్రాజెక్ట్ అయిన జి స్క్వేర్ సెవెన్ హిల్స్‌ను ప్రకటించింది. ఈ మేరకు శనివారం జి స్క్వేర్ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఎండీ బాల రామజేయం మాట్లాడుతూ రాకిండో నుండి 714 ఎకరాల ప్రాజెక్ట్‌ను సొంతం చేసుకోవడమనేది కోయంబత్తూరును ప్రధాన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా మార్చే భారీ పెట్టుబడుల శ్రేణిలో తాజాదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇటీవలి పెట్టుబడులైన ఆస్ట్రియా రియల్ ఎస్టేట్ డెవలపర్స్(ఫీనిక్స్ మిల్స్ అనుబంధ సంస్థ) రిటైల్ అభివృద్ధి కోసం 9.03 ఎకరాల కొనుగోలు, ప్రపంచ స్థాయి ఐటీ పార్క్ కోసం ఎల్ అండ్ టి యొక్క నిబద్ధత మరియు ఎల్కాట్ సెజ్‌లో 1,500 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించడం కోసం క్యాప్జెమిని పెట్టుబడులు వంటి వాటి తరువాత ఇది జరిగిందన్నారు. కోవై హిల్స్ ప్రాజెక్ట్, ఇప్పుడు జి స్క్వేర్ సెవెన్ హిల్స్ గా పేరు మార్చబడిందని తెలిపారు. ఇది 714 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, దీని మొదటి దశలో 406 ఎకరాలు అభివృద్ధి చేస్తారని, దీనిలో 3,127 డిటిసిపి, రెరా ఆమోదించబడిన ప్రీమియం ప్లాట్లు ఉంటాయన్నారు. మిగిలిన 308 ఎకరాలు సిగ్నేచర్ విల్లా అండ్ అపార్ట్‌మెంట్ డెవలపర్‌లతో వుమ్మడి భాగస్వామ్య ప్రాజెక్టులు, వాణిజ్య లీజింగ్, వ్యాపార పార్కులు, పాఠశాలలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, ఆర్థిక సంస్థలు, స్పోర్ట్స్ అకాడమీ, మాల్స్, మల్టీప్లెక్స్‌లతో సహా అంతర్నిర్మిత ఐటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం కేటాయించబడ్డాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లో ముందుగా పెట్టుబడి పెట్టె పెట్టుబడిదారులకు బలమైన వృద్ధి సామర్థ్యం తో పాటుగా పచ్చదనంతో సహజంగా చల్లటి మైక్రోక్లైమేట్‌ను సృష్టిస్తుందన్నారు.

# మైలార్దేవుపల్లి డివిషన్‌లో పార్టీని బలోపేతం చేయాలి

**ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ**




రాజేంద్రనగర్, జూన్ 07 (ప్రజా జ్యోతి) మైలార్దేవుపల్లి డివిషన్‌లో పార్టీని బలోపేతం చేయాలని ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. మైలార్దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మైలార్దేవుపల్లి డివిజన్‌లో బిజెపి, మిగతా మోర్చాల కమిటీలు పూర్తిస్థాయిలో వేయాలన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను డివిజన్లోని నాయకులు యువకులకు వివరించి పార్టీ వైపు ఆకర్షించేలా చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వాడవాడల తీసుకెళ్లి ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. డివిజన్లో ఉన్న ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజల వైపు ఉండి పోరాటాలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసి పార్టీని డివిజన్లో నంబర్ వన్ గా నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,

బిజెపి నాయకులు జోగు రవి, అడిగేరాజు, నర్సిరెడ్డి, మహేందర్, శ్రీనివాస్, అంజి, గౌడుగు కొండల, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రఖ్యాత ఫ్లోక్ సింగర్ క్లైమెంట్ జన్మ దిన వేడుకలలో మియాపూర్ బిజెపి నేతలు




శేరిలింగంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ ప్రతినిధి..ప్రఖ్యాత గాయకుడు హైదరాబాద్ మాండలిక భాషలో సంగీత ప్రియులను తన గాన మాధుర్యం తో సుమారు మూడు దశాబ్దాలు పైగా సంగీత ప్రియులను ఉర్రూతలూగిస్తూ నేటికి ఫేమస్ ఫ్లోక్ సింగర్ గా విరాజిల్లుతున్న క్లైమెంట్ జన్మదిన సందర్భంగా మల్కాజ్ గిరి లోని ఆయన నివాసం వద్ద అభిమానులు, సంగీత ప్రియుల, పురప్రముఖుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జన్మదినవేడుకలలో మియాపూర్ డివిజన్ కి చెందిన బిజెపి అధ్యక్షులు. ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, దొంతి శేఖర్ ముదిరాజ్ , నరేశ్ చారి లు సింగర్ క్లైమెంట్ కి శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించి ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ మాండలిక భాషలో సంగీత ప్రియులను ఆకట్టుకున్న ఫేమస్ ఫ్లోక్ సింగర్ క్లైమెంట్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఇంకా మరిన్ని పాటలు పాడుతూ సంగీత ప్రియులను అలరించాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



శామీర్ పేట్, జూన్ 07,(ప్రజాజ్యోతి) నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని సింగాయి పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిడి వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. శనివారం శామీర్ పేట్ మండలం సింగాయి పల్లి లో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పో!!జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు రెండు జతల యూనిఫార్మ్స్, టెక్స్ట్ అండ్ నోట్ బుక్స్, వారానికి మూడు సార్లు గుడ్డు, రాగి జావ అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని,బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె. సురేష్, ఉపాధ్యాయులు జి. అరుణ కుమారి, బి. మురళి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన

**విస్తృతంగా బడిబాట నిర్వహణ.**

**డోర్ టూ డోర్ ప్రచారం.**

నర్వ జూన్ 07 ప్రజా జ్యోతి :నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలు,ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను గుర్తిం చారు.తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులను వివరించారు.పాఠ్య పుస్త కాలు,వర్క్‌బుక్స్,యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనంతో పాటు రాగి జావా అందిస్తున్న

సదుపాయాల గురించి తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను తల్లిదండ్రులకు, గ్రామస్తులకు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థం చేయించేందుకు అత్యాధునిక ప్యానెల్ బోర్డుల ద్వారా డిజిటల్ పాఠాలు బోధించటం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.గత విద్యా సంవత్సరం పదో తరగతి లో 100 శాతం ఉత్తీర్ణత సాధించటం తో పాటు,10 మంది







విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధించటం జరిగిందని వివరించటం జరిగింది.

చదువు తో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు.గత విద్యా సంవత్సరం సైక్లింగ్ లో,షూటింగ్ బాల్ గేమ్స్ లో పాఠశాలకు చెందిన బాల,బాలికలు జాతీయ స్థాయిలో పాల్గొని బహుమతులు సాదించారని ఉపాధ్యాయులు మల్లేష్ తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఒక్క పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమం లో నర్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మన్యం,రాజు,శ్రీనివాసులు,సురేష్,స్వరూప,స్నేహ మరియు పాఠశాల మాజీ చైర్మన్ అయ్యన్న ,విద్యార్థుల తల్లితండ్రులు వెంకటన్న, పుత్రసేన,బాబమ్మ,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం ప్రారంభోత్సవం

**పాపిరెడ్డి గూడలో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



కేశంపేట జూన్ 6 (ప్రజా జ్యోతి ) ప్రతినిధి కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ లో అంగన్వాడి కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు అనంతరం మైత్రి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరు జగదీశ్వరప్ప మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎనం శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి గూడ సీనియర్ నాయకులు తొమ్మిది రేకుల కరుణాకర్ రెడ్డి సర్పంలు అబ్బి సుందరయ్య నందు %అ%భాస్కర్ గౌడ్ పాండు తైద పర్వతాలు కోడూరు రాములు కొండారెడ్డిపల్లి కరుణాకర్ తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

**చేవెళ్ల,ఆలూరు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన చేసిన ముస్లిం సోదరులు**



**చేవెళ్ల జూన్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లింలు బక్రీద్ ను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ ను పురస్కరించుకొని శనివారం చేవెళ్ల మండలంలోని చేవెళ్ల, ఆలూరు, తంగడపల్లి, మల్కాపూర్, జాజిగుట్ట తదితర గ్రామాలలో వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చేవెళ్ల,ఆలూరు గ్రామ శివారులో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగని ముస్లిం మత పెద్దలు తెలిపారు.

## ఓల్డ్ బోయినపల్లి లో బక్రీద్ వేడుకలు



**ఓల్డ్ బోయినపల్లి జూన్ 07(ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయినపల్లి లోని మజీద్ వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న 119 డివిజన్ కార్పొరేటర్ ముదం నర్సింహా యాదవ్ . ముస్లిం లు రంజాన్ పండుగ తరువాత వైభవంగా జరుపుకునే మరో అతిపెద్ద పండుగ బక్రీద్ పండుగ ను శనివారం ఓల్డ్ బోయిన్ పల్లిలో బడి మజీద్ పెద్ద ఎత్తున స్థానిక ముస్లిం లు జరుపుకున్నారు ఈ సందర్భంగా ముస్లిం లు ప్రత్యేక ప్రదానాలు నిరవహించారు . ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య లు ముస్లిం లను అలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పార్టీ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.



బక్రీద్ పండుగను పురస్కరించుకుని కంటోన్మెంట్ రెండవ వార్డ్ లో జరిగిన వేడుకలలో ఫల్గుణ ముస్లిం లకు శుభాకాంక్షలు తెలిపిన బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ , తోపాటు దేవులపల్లి శ్రీనివాస్ , కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గున్నారు ..
సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్ .7 (ప్రజా జ్యోతి )

# మద్యం మత్తులో యువకుల వీరంగం

**కారు అద్దాలు ధ్వంసం, కారులో ఉన్న ముగ్గురిపై దాడి**

**బక్రీద్ పండగకు గొర్రెల కోసం వెళు తుండగా ఘటన**

**పోలీస్ స్టేషన్లో బాధితుల ఫిర్యాదు కేసు నమోదు**



**చేవెళ్ల జూన్ 07(ప్రజా జ్యోతి):** మద్యం మత్తులో కొంత మంది యువకులు వీరంగం సృష్టించారు. తప్పతాగి రోడ్డుపై బైక్ నిలిపి నానా హంగామా చేశారు. ఇదేమిటని ప్రశ్నించిన ముగ్గురిపై ఆ యువకులు దాడి చేసి.. కారు అందాలు పగలగొట్టి భీభత్సవం సృష్టించారు. ఈ ఘటన చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామంలో శు క్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు పోలీస్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. చేవెళ్ల గ్రామానికి చెందిన మహ్మద్ శఫియోద్దీన్ అతని పెద్ద కుమారుడు తఖియోద్దీన్ స్నేహితుడు మహ్మద్ హుస్సేన్ కలిసి బక్రీద్ పండగ నేపథ్యంలో గొర్రెల కొన్నుగోలుకు శు క్రవారం రాత్రి చేవెళ్ల మండలం ఎన్కేపల్లి గ్రామానికి వెళుతున్నారు. ఊరెళ్ల గ్రామం మీదుదుగా ఎన్కేపల్లి వెళ్లే క్రమంలో.. ఊరెళ్ల గ్రామానికి చెందిన గూడెపు శ్రీను, అదే గ్రామానికి చెందిన కిరణ్ తో పాటు మరో ఐదు మంది యువకులు తప్పతాగి రోడ్డుపై బైక్ నిలిపారు. ఈ సమయంలో హారన్ కొట్టినా.. యువకులు రోడ్డుపై నుంచి పక్కకు జరగలేదు. కారులో నుంచి కిందకి దిగి బైక్ ను పక్కకు తీయాల్సిందిగా రెక్వెస్ట్ చేశారు. మేం బైక్ తీయం.. ఎందుకు తీయాలి.. తీయకుంటే మీరు ఏం చేస్తారు.. అంటూ యువకులు వాగ్వివాదానికి దిగారు. ఇరువురికి మధ్య మాటల పెరిగాయి. పీకల వరకు మద్యం సేవించి మత్తులో ఉన్న ఆ యువకులు కారులో ఉన్న ముగ్గురిపై దాడి



చేశారు. రాళ్లు చేత పట్టుకుని కారుపైకి ఎక్కి చంపుతామని బెదించారు. చేతిలో ఉన్న రాళ్లతో అద్దాలు పగలకొట్టారు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో గ్రామస్తులు ఘటన స్థలికి చేరుకుని ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు. యువకుల దాడిలో ముగ్గురు గాయపడ్డారు. భయభ్రాంతులకు గురిచేసిన యువకులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని మహ్మద్ శఫియోద్దీన్ చేవెళ్ల పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫిర్యాదు మేరకు యువకులపై క్రైమ్ నెంబర్ 386/2125 ప్రకారం 126(2),118(1), 324(4),351(2) తదితర సెక్షన్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గాంధీ



**శేరిలింగంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి):**మత సామరస్యానికి ప్రతీక ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే పండుగ బక్రీద్ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. బక్రీద్ పర్వదినంను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన ముస్లిం సోదరులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారి తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని,మత సామరస్యానికి ప్రతీక అని ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లాను ప్రార్ధిస్తూ మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దల తో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది ,బక్రీద్ చాలా పవిత్రమైన పండుగ అని ,మత సామరస్యానికి ప్రతీక అని ,

ముస్లిం సోదరులందరు .పండుగను చక్కటి వాతావరణం లోకటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని కోరడం జరిగినది.బక్రీదు పండుగను విజయవంతంగా ,ఆనందముగా జరుపుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, ప్రసాద్, రామచంద్రారెడ్డి, అనిల్ మరియు ముస్లిం సోదరులు ఇస్మాయిల్, మున్నా, కైసర్, చాంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# లారీ టక్కరి ఇవ్వడంతో వ్యక్తి మృతి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 07:** ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాలు గద్వాల మండలం గోనుపాడు గ్రామ నివాసి కురువ మద్దిలేటి,టిఎస్ 08 యూ జి 5894 బొలేరొతో శనివారం ఉదయం 7 గంటలకు తమ గ్రామం నుండి పెబ్బేరు సంతకు కురువ మద్దిలేటితో పాటు కురువ రాముడు ఇద్దరు ముగ్గురు కలిసి వెళ్లడం జరిగింది,సంత ముగించుకొని ఉదయం 11:30 నిమిషాలకు తిరుగు ప్రయాణంలో కృష్ణ నది బ్రిడ్జిపై తమ బొలెరో పంచర్ కావడంతో బొ లేరో బ్రిడ్జిపై ఆపి పంచర్ చేయించుకొని టైరు బిగించిన తర్వాత తమ బొలెరో ఎక్కడానికి వెళ్తుండగా వెనకాల నుండి వేగంగా వస్తున్న హెచ్ఆర్ 36 ఏసి 7117 ఒక లారీ కంటైనర్ కురువ రాముని టక్కరి ఇవ్వగా తన కాలు

తన పొట్టలో తీవ్ర రక్త గాయాలు కాగా కర్నూల్ గవర్నమెంట్ హాస్పటల్ కి తరలించగా హాస్పటల్ డాక్టర్ పరిశీలించి కురువ రాముడు చనిపోయినట్లు తెలిపారని కురువ రాముడు తో పాటు వెళ్లినటువంటి వ్యక్తులు తెలిపారని ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెల్పడం జరిగింది.ఎస్సై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది.

# ట్రైన్ క్రింద పడిన నవ వరుడు

# భార్య చూస్తుండగానే మృతి

**ఘటన స్థలం లో రక్తపు మడుగులో పడివున్న సాయి**





**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ జూన్ 7 (ప్రజా జ్యోతి)** ఆనందంగా గడపాలని హనీమూన్ బయలుదేరిన నవ దంపతుల ప్రయాణం విషాదంగా ముగిసింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో జరిగిన ఈ ఘటనలో... భర్త భార్య చూస్తుండగానే మృతి చెందాడు. వివరాలలో కి వెళ్తే .. వరంగల్ కి చెందిన ఉరగొండ సాయి (28) కి మూడు నెలల క్రితం మాధురి తో వివాహమైంది. హనీమూన్ కోసం గోవా వెళ్లెందుకు రైల్వే టికెట్లు రిజర్వేషన్ చేసుకున్నారు.శుక్రవారం భార్య, బావమరిది, నలుగురు స్నేహితులతో కలిసి గోవాకు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కు చేరుకొని వాస్కోడిగామా ఎక్స్ ప్రెస్ రైలు ఎక్కారు. రైలు బయలుదేరడానికి ఆలస్యం కావడంతో ప్లాట్ఫాంపై ఉన్న ఓ స్టాల్లో వాటర్ బాటిల్ కొనేందుకు సాయి ట్రైన్ నుండి క్రిందకు దిగి %ు% వెళ్లాడు. అంతలో రైలు బయలుదేరడంతో బోగీలో ఉన్న స్నేహితులు చైన్ లాగారు ఈ క్రమం లో రైలు ఆగింది. సాయి స్నేహితులైన ఇద్దరు యువకులను ఆర్పీఎఫ్ పోలీసులు ప్లాట్ ఫాంపైకి తీసుకువచ్చారు.

అప్పుడే రైలు ఎక్కిన సాయి విషయం తెలుసుకొని తిరిగి కిందికి వచ్చాడు. అక్కడున్న పోలీసులను ఫైన్ చెల్లిస్తామని.. రైలు వెళ్లిపోతుందని.. వదిలి పెట్టమని ప్రాధేయపడుతుండగా రైలు బయలుదేరింది. రైలులో భార్య, బావమరిది, మరో ఇద్దరు స్నేహితులు ఉన్నారు. అతడు వేగంగా వెళ్లి రైలు ఎక్కేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తూ కాలుజారి రైలు, ప్లాట్ఫాం మధ్య పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# హనుమాన్ దేవస్థానం చైర్మన్ గా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి



**ఎల్బీనగర్ జూన్ 07 ప్రజా జ్యోతి ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానమునకు నియమించబడిన ధర్మకర్తల మండలి చైర్మన్ ఎన్నికకై దేవస్థాన ప్రాంగణములో సమావేశము కాగా చంద్ర శేఖర్, సహాయ కమీషనరు, దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా గారి పర్యవేక్షణలో ఎన్నిక నిర్వహించడం జరిగినది. ఇట్టి ఎన్నికలో ధర్మకర్తలందరూ ఏకగ్రీవంగా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ఆలయ పాలక మండలి చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగినది.

ఇట్టి కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. లావణ్య, ధర్మకర్తలు దండు ప్రవీన్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివస్, జనుంపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, నారాయణ్ దుర్గా రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, పూల నాగరాజు, శ్రీమతి కే. కవిత, శ్రై వోరుగంటి నరేష్, కొండ్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివస్ గౌడ్, అనుముల రవీందర్ రెడ్డి మరియు ఆలయ ఎక్స్-అఫ్ఫీషిఓ మెంబెర్ శ్రీ ఎస్. అంబా ప్రసాద్ గార్లు పాల్గొనడం జరిగినది.

ఎన్నిక అనతరము సహాయ కమీషనరు మరియు ఆలయ కార్యనిర్వహణధికారి, ఇతర ధర్మకర్తలు అందరూ నుతన చైర్మంగా ఎన్నికైన ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పూజారులు అధికారులు ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లిములు....**



**నర్వ జూన్ 07 ప్రజా జ్యోతి :** బక్రీద్ పర్వదిన వేడుకలను శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.నర్వ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని రాయికోడ్,లంకాల,సీపూర్,కల్వల పెద్ద కడుమూర్ తదితర గ్రామాల్లో ముస్లింలు కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్దకు చేరుకుని ఈదుల్- అజా ప్రత్యేక నమాజు చేశారు.అనంతరం భక్తిశ్రద్ధలతో బక్రీద్ నమాజ్ లు చేశారు.నర్వ,రాయికోడ్ జామియా మజీద్ లలో ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు .ప్రేమ,త్యాగం, సహనం,పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని పలువురు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ కుల,మతాలకతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు.ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మజీద్ కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా నర్వ పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్వ జమా మజీద్ ప్రెసిడెంట్ సాహెబ్ హుస్సేన్,మత పెద్దలు ఖలీల్,రఫీ,జబ్బార్,ఖాజా మైనొద్దీన్, ఉస్మాన్,ఫయ్యాజ్, ఖాజా,ఖదీర్,అశ్వక్, మౌలాలి,ఇక్బాల్,ఫజల్,పెద్ద మౌలాలి,బాబు మియా తదితరులు పాల్గొన్నారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**రక్తదానానికి యువత ముందుకు రావాలి**



**నాగర్ కర్నూల్, జూన్ 07 ప్రజా జ్యోతి**
ప్రాణాపాయ,అపద సంకట స్థితిలో ఉన్న వ్యక్తికి అవసరమైన రక్తదానం చేయడంతో వారీ ప్రాణాలు కాపాడుటలో యువత ముందుండాలని యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు అన్నారు.శనివారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన తిరుపతయ్య తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతూ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో చికిత్సకు చేరడంతోవైద్యులు నిర్ధారించి రక్తం తక్కువగా ఉంది ఎ.బి పాజిటివ్ రక్తం వెంటనే ఎక్కించాలనడంతో ఈ ప్రాంతంలో రక్తం లేకపోవడంతో యువశక్తి ఫౌండేషన్ మిషన్ సభ్యులు ప్రదీప్ వెంటనే స్పందించి అతనికి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు.ఆరోగ్యవంతమైన యువతీ, యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు మహేందర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో కిడ్నీ ఆపరేషన్ కోసం ఓ నెగటివ్,వనపర్తి జిల్లాలో తలసీమియా చిన్నారికి బి పాజిటివ్,నారాయణపేట జిల్లాలో గర్భిణీ స్త్రీకి బి నెగిటివ్ రక్తం,పాలమూరు జిల్లాలో గర్భిణీ స్త్రీకి బి నెగిటివ్ రక్తం అందించామని కాగితాల మధు తెలిపారు.వివిధ జిల్లాలో యువత ముందుకు రావడంతో రక్తం ఉచితంగా అందజేస్తున్నామని ఆయన తెలిపారు.ఆపదలో ప్రాణాపాయ స్థితిలో రక్తం అవసరమైన వారు 9949446340, 9908806285 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.రక్తదానం చేసిన యువతను అభినందించారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**మహిళలు దేంట్లో తక్కువ కాదు**

**మహిళ తలచుకుంటే ఏదైనా చేయగలదు**





**గద్వాల (ప్రజాజ్యోతి) జూన్ 07:** మహిళలు అన్ని రంగాలలో రాణించి పురుషులకు ధీటుగా నిలబడాలని బోయలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే,ఓంకార్ అన్నారు.45 రోజుల్లో కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చిన రత్నకుమారి శిక్షణ పూర్తి కావడంతో దాదాపు ముప్పై మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ ఇచ్చిన వారికి మంజూరైన ధృవపత్రాలను గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓంకార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఓంకారు మాట్లాడుతూ..రాజ్ కుమార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చేతివృత్తులపై శిక్షణ ఇవ్వడం పట్ల సంస్థ నిర్వాహకురాలు రత్నకుమారిని అభినంది ంచారు.ఇంకా భవిష్యత్తులో శిక్షణలు కల్పించి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ స్వచ్ఛంద సేవకురాలు రత్నకుమారి,మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలోని కేసు చేదించిన గద్వాల పోలీసులు




**గద్వాల జూన్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గద్వాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ చేసిన లారీని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు.అయితే బాధితుడు సాదిక్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకున్న ఎస్సై కళ్యాన్ కుమార్ విచారణ చేపట్టారు.అయితే ఎత్తుకెళ్లిన లారీని సాంకేతిక విభాగ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశీలించారు.అయితే వనపర్తి,పెబ్బేర్,బిజినపల్లి,నాగర్ కర్నూల్ ,బాల్నగర్,మీదుగా లారీ వెళ్తున్నట్లు గుర్తించారు.దాదాపు 8 గంటల వ్యవధిలోనే బాల్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద లారీని గుర్తించారు.దీంతో లారీని పోలీసులు స్వాధీనం చేసుకొని గద్వాల స్టేషన్ కు తరలించారు.లారీ విలువ 10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.కేసు చేదనలో సాంకేత విభాగ సిబ్బంది చంద్రయ్య,కిరణ్,రాజు, యాదవ్ లు కృషి అభినందనీయ మన్నారు.స్వాధీనం చేసుకున్న లారీని బాధితులకు ఇవ్వనున్నట్లు ఎస్సై తెలిపారు.

# పేదింటి కుమార్తెల వివాహాలు భారం కావొద్దు

**మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**

**మానవతా దృక్పథంతోనే ఆర్థిక సహాయం**

**ఒక్కో కుమార్తె వివాహానికి రూ. 10 వేల తోడ్పాటు**

**శ్రీనివాస్ సాయం పట్ల తల్లిదండ్రుల కృతజ్ఞతలు**



**యాచారం, జూన్ 07 (ప్రజాజ్యోతి):** నిరుపేద కుటుంబాల్లోని ఆడ పిల్లల పెళ్ళీలు వారి తల్లి దండ్రులకు తలకు మించిన భారం అవుతుండడంతో ఒకటి కాదు రెండు కాదు ఐదు కుటుంబాల కుమార్తెల వివాహాలకు నేనున్నాను అంటూ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ తన వంతు పెళ్ళి కానుకగా ఆర్థిక తోడ్పాటును అందజేశారు. మాల్ లో నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన గుడుగుంట్ల సునీత రమేష్, గుడుగుంట్ల నిర్మల కుమార్, గుడుగుంట్ల పద్మ రాములు, వస్కుల అండాలు రాములు, ముదిగొండ మంజుల రామచంద్రి 5 కుటుంబాల కుమార్తెల వివాహానికి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున శ్రీనివాస్ రూ. 50 వేలు సాయం అందజేశారు. పేదింటి కుటుంబాల్లో తల్లిదండ్రులకు తమ కుమార్తెల వివాహం భారం కావొద్దన్న ఉద్దేశంతో మానవతా దృక్పథంతో పేదింటి కుటుంబాల కుమార్తెల పెళ్లిళ్లకు తన వంతు తోడ్పాటు అందజేసినట్లు శ్రీనివాస్ చెప్పారు. నిరుపేద కుటుంబాలకు ఎన్నో విధాలుగా సాయం అందజేస్తూ తన తోడ్పాటును అందజేస్తున్న తీరు పట్ల పలువురు స్థానికులు శ్రీనివాస్ ను అభినందించారు. కుటుంబాల తల్లిదండ్రులు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, మాజీ వార్డు సభ్యులు గొల్లపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ ట్యూమర్ గుర్తించి చికిత్స చేస్తే ప్రాణాలు కాపాడవచ్చు



**హైదరాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** బ్రెయిన్ ట్యూమర్ ను త్వరితగతిన గుర్తించి సరైన సమయంలో తగిన చికిత్స పొందితే ప్రాణాలను రక్షించవచ్చని కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ బ్రాంచ్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ అరుణ్ రెడ్డి పేర్కొన్నారు. బ్రెయిన్ ట్యూమర్లపై అవగాహన పెంచడం, తొందరగా గుర్తించడం, సమయానికి వైద్యం అందించడం కీలకమని అన్నారు. జూన్ 8న ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించేందుకు శనివారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సిన వైద్య చికిత్సలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కేర్ హాస్పిటల్స్ 'పవర్ ఆఫ్-3' పేరుతో ప్రచారం ప్రారంభించిందని తెలిపారు. అత్యవసర చికిత్సను బలోపేతం చేయడానికి, కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్ లోని అన్ని ఆసుపత్రులలో 30 నిముషాల్లో చేరుకునే 5జి టెక్నాలజీతో కూడిన అంబులెన్సులు అందుబాటులోకి తెచ్చిందన్నారు. చికిత్సకు లొంగని తలనొప్పి, కాళ్లు, చేతుల్లో తిమ్మిరి, జలదరించినట్లు అవుతుండటం, ఏకాగ్రత కుదరక పోవటం, జ్ఞాపకశక్తికి సంబంధించిన సమస్యలు, మానోభావాలు, వ్యక్తిత్వంలో మార్పులు, బాలెన్స్ కోల్పోయి తూలటం, పొట్టలో వికారం, వాంతులు, వినికిడి, దృష్టిలో ఇబ్బందులు ఉంటే ఇవి బ్రెయిన్ ట్యూమర్ అనే తీవ్రమైన నరవ్యవస్థ సంబంధిత వ్యాధికి ప్రారంభ లక్షణాలు కావచ్చని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం సంస్థ ప్రకారం, ప్రతి యేటా ప్రపంచ వ్యాప్తంగా 3 లక్షల మందికి పైగా బ్రెయిన్, నర్వస్ సిస్టమ్ ట్యూమర్లు బాధ పెడుతున్నాయన్నారు. మన దేశంలో ఏటా సుమారు 40 వేల కొత్త కేసులు, చాలా వరకు ఈ ట్యూమర్లు తీవ్రమైన స్థాయికి చేరిన తర్వాతే గుర్తించ బడుతున్నాయని అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న సైనికుడికి సన్మానం



**నాగర్ కర్నూల్, జూన్ 07 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా తూడుకుర్తి గ్రామానికి చెందిన సైనికుడు ముజీబ్ ఉర్ రెహమాన్ కు ఘన సన్మానం జరిగింది.ఆపరేషన్ సింధూర్ లో భాగంగా విధులు నిర్వహించి ఇటీవల బక్రీద్ పండుగ కోసం సెలవు పై స్వగ్రామానికి వచ్చిన ఆయనను మస్జిద్ కమిటీ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం ఈద్గాలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమం మస్జిద్ కమిటీతో పాటు గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టినట్లు మస్జిద్ కమిటీ బాధ్యులు మహమ్మద్ ఖాజా బాబా తెలిపారు.ఈ సందర్భంగా దేశం కోసం నిబద్ధతతో శత్రువు దేశంపై పోరాడి విజయం సాధించి స్వగ్రామానికి ఆపరేషన్ సింధూర్ లో భాగస్వామి అయిన సైనికుడు ముజీబ్ ఉర్ రెహమాన్ రావడం మాకు ఎంతో గర్వంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు,మజీద్ కమిటీ పెద్దలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహంలో పాము కలకలం



**నాగర్ కర్నూల్, జూన్ 07ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా తాడూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో నాగుపాము కనిపించడంతో హాస్టల్ అధికారులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే స్నేక్ క్యాచర్ వంశీకి సమాచారం అందించగా అతడు పాముని చాకచక్యంగా డబ్బాలో బంధించి అడవి ప్రాంతంలో వదిలివేశాడు.అనంతరం వంశీ మాట్లాడుతూ మీ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా పాములు కనిపిస్తే హాని చేయకుండా 9703476691 నంబర్కు కాల్ చేయాలని కోరారు.